వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

రామగిరి(నల్లగొండ): దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర నల్లగొండ పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యాత్రలో భవానీ భక్తులు, మహిళలు, యువకులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేశారు. యువతీ యువకుల ఆటపాటలు, కోలాటాలు, చెక్క భజనలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు అమ్మవారి చీరలు, లడ్డు ఇతర సామగ్రి వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు. పట్టణంలోని పాతబస్తీ, మాన్యంచెల్క, సావర్కర్‌నగర్, రాక్‌హిల్స్‌కాలనీ, బోయవాడ, దేవరకొండ రోడ్డులో అమ్మవారి విగ్రహాలు, కలశాలను ఊరేగించారు. అనంతరం వల్లభరావు చెరువుతో పాటు పలు ప్రాంతాలకు విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

యువతలో భక్తిభావం పెరగాలి

నల్లగొండ టౌన్: యువతలో భక్తిభావం పెరిగినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని అదనపు ఎస్పీ రమేష్ అన్నారు. నల్లగొండలోని చంద్రగిరి విలాస్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన దుర్గామాత శోభాయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. దుర్గామాత విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ఇతర శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ సైదా బాబా, కాలనీవాసులు లోడంగి గోవర్ధన్, చందన్‌యాదవ్, రత్నాకర్‌రావు, పున్న కృష్ణ, శంకర్, రవీంద్రనాథ్ సుధాకర్, సత్తయ్య, శ్రీను, సైదులు, వెంకటేశ్వర్లు, వెంకన్న, భవాని స్వాములు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామంలో విజయ కనకదుర్గాదేవి ఆలయం ఎదుట ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారి శోభాయాత్ర శుక్రవారం రాత్రి కోలాహలంగా నిర్వహించారు. మహిళలు కోలాట ప్రదర్శనలు, ఆటపాటల మధ్య శోభాయాత్ర కొనసాగింది. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మసోమయ్య, ఆలయ అధ్యక్షుడు కోమటిరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలయ చైర్మన్ ముస్కు స్టాలిన్‌రెడి, మార్కెట్ డైరెక్టర్ వరకాంతం శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సామ సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి జాన్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, కొడదల బక్కయ్య, భీమనబోయిన వెంకటయ్య, ఎలిజాల సైదులు, కొడదల లింగయ్య, బాదిని సోమయ్య, మాచర్ల రాములు, గర్శకోటి వెంకన్న, లగిశెట్టి శ్రీను, ఆలగడప సైదులు, శ్యామల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని మునుకుంట్ల, కట్టంగూర్, పరడ, ఈదులూరు, ముత్యాలమ్మగూడెం, అయిటిపాముల, చెర్వుఅన్నారంతోపాటు పలు గ్రామాల్లో దుర్గాదేవి శోభాయాత్రను భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గామాత విగ్రహాలను డప్పుచప్పుళ్లు, భజనలు, కోలాటాల మధ్య వీధుల వెంట ఊరేగించారు.



నల్లగొండ : శ్రీనగర్ కాలనీలో దుర్గామాత శోభాయాత్ర సందర్భంగా కోలాటం వేస్తున్న మహిళలు



నల్లగొండ టౌన్: దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న అదనపు ఎస్పీ రమేష్ తదితరులు



నల్లగొండ : శోభాయాత్ర వేడుకల్లో పాల్గొన్న పట్టణ ప్రజలు



నల్లగొండ : రాక్ హిల్స్ కాలనీలో కర్ణాటక కళాకారుల విన్యాసాలు



వల్లభరావు చెరువు వద్ద దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన వేడుకలు



నల్లగొండ : శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు



నకిరేకల్ : నోములలో దుర్గామాత శోభాయాత్ర



కట్టంగూర్ : మునుకుంట్లలో ..

క్లుప్తంగా

ప్రలోభ పెట్టే పార్టీలకు ఓటు వేయొద్దు

మునుగోడు: ఓటర్లను ప్రలోభ పెట్టే పార్టీలకు ఓటు వేయవద్దని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం కోరారు. శుక్రవారం మునుగోడులోని సీపీఎం కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజల సమస్యల కోసం, పేదరిక నిర్మూలన కోసం పనిచేసే సీపీఎం ఈ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీచేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేష్, మునుగోడు, మర్రిగూడ, చండూరు మండలాల కార్యదర్శులు సాగర్ల మల్లేష్, ఏర్పుల యాదయ్య, జేర్రిపోతుల ధనంజయ్ గౌడ్, నాయకులు మిర్యాల భరత్ కుమార్, యరసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్లైవుడ్ దుకాణం దగ్ధం

చిట్యాల: పట్టణంలోని సాయిద్వారకాపురి కాలనీలోని ఓ ప్లైవుడ్ దుకాణంలో ప్రమాదవశాత్తు దేవుడి పటం వద్ద పెట్టిన దీపం అంటుకుని మంటలు చెలరేగి గురువారం షాపు దగ్ధమైంది. వివరాలు.. సాయిద్వారకాపురి కాలనీలోని ప్లైవుడ్ షాపులో ఆ షాపు యజమాని దసరా పండుగ సందర్భంగా దేవుళ్ల ఫొటోల వద్ద పూజలు చేసి దీపం పెట్టి వెళ్లాడు. అనంతరం ప్రమాదవశాత్తు దీపం మంటలు దుకాణానికి అంటుకున్నాయి. చుట్టుపక్కలవారు చూసి వెంటనే షాపు షట్టర్‌ను తొలగించి మంటలను నీటితో ఆర్పివేశారు. ఘటనలో సుమారుగా రూ.లక్ష వరకు ఆస్తి నష్టం వాటిల్లింది.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

కట్టంగూర్ : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని అయిటిపాముల జీపీ పరిధి గంగదేవిగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధిత రైతు రెడ్డెబోయిన శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారీ మాదిరిగా తన గేదెలను మేత మేపేందుకు తోలుకెళ్తుండగా తెగిపడి ఉన్న విద్యుత్ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో గేదె విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాయి. గేదె విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

మందు, నాన్‌వెజ్ ముట్టని గ్రామస్తులు

తిప్పర్తి : గాంధీ జయంతి, విజయదశమి గురువారం ఒకేరోజు ఉండడంతో తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామ ప్రజలు చుక్కా, ముక్కా ముట్టకుండా దసరా వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని నిర్ణయించారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు మందు, మాంసం ముట్టరాదని గ్రామంలో గురువారం ఉదయం చాటింపు చేశారు. అందరు ఏకతాటిపై ఉండి దసరా పండుగను సాదాసీదాగా జరుపుకోవాలని తీర్మానించారు. గ్రామంలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున గ్రామంలో ఏ ఒక్కరూ కూడా మాంసం తినకుండా ఉండాలని నిర్ణయించారని తెలిపారు. దసరా రోజు జమ్మి చెట్టుకు పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, యర్రమాద నరేందర్ రెడ్డి, గ్రామస్తులు లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, లొడంగి వెంకన్న, సంజీవ, సీహెచ్.శ్రీనివాస్, అశోక్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు

మిర్యాలగూడ టౌన్ : హిందుత్వం.. ఒక జీవన విధానమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నల్లగొండ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ బంటు జనార్దన్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు రోడ్డులో గల రాజా రైస్ మిల్ అపార్ట్‌మెంటులో గురువారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాషాయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయుధ పూజ నిర్వహించి మాట్లాడారు. జాతి నిర్మాణం కోసం ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమికను పోషిస్తుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్లు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్ చెరుపల్లి కరుణాకర్, వీరబోమ్మల యాదగిరి, బండారు ప్రసాద్, సుధాకర్, అజయ్, కిశోర్, శ్రీనివాస్ ఉన్నారు.

లయన్స్ క్లబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మిర్యాలగూడ : పట్టణంలోని రామచంద్రగూడెంలో గల టీకేవీ రంగనాయకమ్మ, రంగాచార్యులు కంటి వైద్యశాల ఆవరణలో లయన్స్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, పాశం రవీందర్‌రెడ్డి, రాజు, అనంతరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రమేష్, మదన్‌మోహన్, బాబురావు, వెంకటరత్నం, మధుసూదన్, సతీష్, రామకృష్ణ, కేఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

గుండెపోటుతో లైబ్రేరియన్ మృతి



నాగయ్య(ఫైల్)

రామగిరి(నల్లగొండ): జిల్లా గ్రంథాలయంలో అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కట్ట నాగయ్య(55) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. వివరాలు.. కట్ట నాగయ్య దసరా పండుగకు తన స్వగ్రామం వలిగొండ మండలం నాగారం గ్రామానికి వెళ్లాడు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకున్నారు. తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండెలో నొప్పి వస్తోందని కుటుంబ సభ్యులకు చెప్పి కొద్ది నిమిషాల్లోనే చనిపోయాడు. నాగయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నాగయ్య మృతదేహానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.హఫీజ్ ఖాన్, మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగారంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

తోపుల మైసమ్మ తొట్టెల పండుగ



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): దసరా సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లైన్‌వాడీలోని కాలనీవాసులు తోపులమైసమ్మ తొట్టెల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ములకల ముత్తమ్మ ఆధ్వర్యంలో తొట్టెలలో అమ్మవారిని మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు, బలి కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో నాగలక్ష్మి, సరస్వతి, వట్టేపు శోభన్‌కుమార్, సూర్యదత్, జగన్‌మోహన్, శ్రీకాంత్, ఐశ్విక పాల్గొన్నారు.



గుడి వద్ద భక్తుల సందడి

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



నకిరేకల్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య



తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

నకిరేకల్ : గాంధీ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్‌లో ఘనంగా జరుపుకున్నారు. గాంధీ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జల రామకృష్ణ, వీర్లపాటి నర్సింహారావు, ఉప్పల రమేష్, బచ్చుపల్లి గంగాధర్‌రావు, కొండ వెంకన్న, మట్టిపల్లి వీరు, కందాల భిక్షంరెడ్డి, యాసారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నకిరేకల్‌లోని ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగల సంఘం,, లయన్స్ క్లబ్ నవ్య క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఆ సంఘం అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, లయన్స్, నవ్య క్లబ్‌ల అధ్యక్షులు రేపాల సతీష్, ఎస్.రమాదేవి, వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎస్.రాంమోహన్‌రావు, రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రతినిధులు వీరమల్ల రవీందర్, వంటల రామలింగయ్య, కందుల సోమయ్య, లయన్స్ ప్రతినిధులు అండెం వెంకన్న, బానాల రాంరెడ్డి, దుస్స సత్యనారాయణ, శివకోటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సిలార్‌మియాగూడెంలో..

తిప్పర్తి : గాంధీ జయంతి వేడుకలను తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి మాజీ సర్పంచ్ చింతకుంట్ల రవీందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవితనరేందర్‌రెడ్డి, లింగారెడ్డి, చింతకుంట్ల సుదర్శన్‌రెడ్డి, లొడంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : గాంధీ జయంతిని కట్టంగూర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దోతులు, కండువాలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పి.రాములు, సభ్యులు కడవేరు మల్లికార్జున్, ఐతగోని లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి వెంకన్న, రాపోలు వెంకటేశ్వర్లు, మంగదుడ్ల శ్రీను, చెరుకు శ్రీనివాస్ ఉన్నారు.

శాలిగౌరారం: మండలంలో గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



శాలిగౌరారంలో...

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతి చెందడంతో శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో దామోదర్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, బుర్రి శ్రీనివాసరెడ్డి, అబ్బగోని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతదేహన్ని హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు తీసుకెళ్తుండగా నకిరేకల్‌లో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో వాహనాన్ని ఆపి నివాళులర్పించారు. దామోదర్‌రెడ్డి పార్థివదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ జెండా కప్పి, పూలమాల వేశారు. కార్యక్రమంలో దుబ్బాక నర్సింహారెడ్డి, టీపీసీసీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, బ్రహ్మదేవర రమేష్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాస కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో విజయదశమి వేడుకలు

విజయదశమి పర్వదిన వేడుకలను గురువారం నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శమీ పూజలు నిర్వహించారు. జమ్మి ఆకును ఒకరికొకరు పంచుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్ : పటేల్‌నగర్‌లో శమీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు



నకిరేకల్ : సాయి మందిరంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలు



మునుగోడు : ఎల్లగలగూడెంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సత్యం



కేతేపల్లి : భీమారంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



కట్టంగూర్ : జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు



తిప్పర్తి : ఎల్లమ్మగూడెంలో దుర్గామాత వేషధారణలో చిన్నారులు

ఏకాదశి యజ్ఞం



యజ్ఞంలో పాల్గొన్న మహిళలు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో తృతీయ వార్షిక ఏకాదశి మహా యజ్ఞాన్ని శుక్రవారం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ-శశిరేఖ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు అభిషేకాలు, యజ్ఞం చేశారు. కార్యక్రమంలో కడవేరు శ్రీకాంత్-జ్యోతి, గుడిపాటి పద్మ, కొత్త శోభ, కొంపెల్లి మంగమ్మ, మూడుదుడ్ల అండాలు, చెరుకు శంకరమ్మ, ఇల్లెందుల మణెమ్మ, కొంపెల్లి సుజాత, ప్రవళిక, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఖడ్గం ఊరేగింపు

రామగిరి(నల్లగొండ): విజయదశమి సందర్భంగా ఆర్య సమాజ్ మందిరం ఆధ్వర్యంలో పాతబస్తీలోని ఆర్య సమాజ్‌లో గురువారం యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదూరు శ్రీనివాసరెడ్డికి మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఖడ్గాన్ని అందజేశారు. అనంతరం కర్ర సాములు, కోలాటాలు, నృత్యాలతో ఖడ్గాన్ని ఊరేగించారు. పాతబస్తీ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, క్లాక్ టవర్, రామగిరి మీదుగా ఆర్య సమాజ్ వరకు ఊరేగింపు కొనసాగింది. కార్యక్రమంలో ఆర్య సమాజ్ చైర్మన్ బోయపల్లి కష్టారెడ్డి, గోపాల్ రెడ్డి, షాపల్లి రవి ప్రసాద్, ఎర్రమద లక్ష్మీనర్స్, జోష్ణ, కటికం సత్తయ్య, జంజిరాల నాగరాజు, జొన్నలగడ్డ శశిరేఖ, పండిత్ విశ్వామిత్ర తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపులో పాల్గొన్న ఆర్యసమాజ్ సభ్యులు



ఖడ్గాన్ని అందజేస్తున్న నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి